<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ)</u>

<u>కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.</u>

**పత్రికా ప్రకటన**

**తేదీ: 06.10.2025**

## <u>అమరావతిలో పర్యటించిన ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) బృందం</u>

ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) బృందం సోమవారం రాజధాని అమరావతి పర్యటనకు విచ్చేసింది. ఏడీబీ- వాటర్ & అర్బన్ డెవలప్మెంట్ సెక్టార్ బృందంలోని సభ్యులైన నోరియా సైటో(సీనియర్ డైరెక్టర్), మనోజ్ శర్మ(డైరెక్టర్), సంజయ్ జోషి(ప్రిన్సిపాల్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్), అశ్విన్ హోసూర్ విశ్వనాధ్(సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్)లు తొలుత విజయవాడలోని సిఆర్డిఏ కార్యాలయానికి వచ్చారు. ఏడీబీ బృందానికి సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్, అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్, అమిలినేని భార్గవ తేజ్ ఐఏఎస్ స్వాగతం పలికారు. అనంతరం సిఆర్డిఏ, అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడిసిఎల్)లోని ముఖ్య అధికారులతో బ్యాంకు బృందం సమావేశమైంది. సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణ పురోగతిని కమిషనర్ గారు వివరించారు. అలాగే సమావేశంలో బ్యాంకు ప్రతినిధులు పలు అంశాలపై అధికారులతో చర్చించారు. అదేవిధంగా అమరావతి నిర్మాణంలో రైతుల సహకారం, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అనుసరించి పనులు జరుగుతున్న క్రమాన్ని బ్యాంకు బృందానికి వివరించారు. రాజధాని అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో అమలు చేస్తున్న పర్యావరణ, సామాజిక సంక్షేమ కార్యకలాపాలు, అమరావతిలో సిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉద్యోగ, ఉపాధి కల్పన కార్యక్రమాల గురించి వివరించారు. కార్మికుల సంక్షేమం కోసం పాటిస్తున్న విధానాలను వివరించారు.

అనంతరం బ్యాంకు బృందం మందడంలోని సిఆర్డిఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(SDC) కార్యాలయం, శాఖమూరు రిజర్వాయర్, నిర్మాణం పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాల సముదాయాలు, గెజిటెడ్ అధికారుల భవనాలు, అమరావతి గవర్నమెంట్

కాంప్లెక్స్(AGC)లో శాసనసభ, HOD టవర్స్ నిర్మాణ ప్రాంతాలు, N9 రహదారి నిర్మాణ పనులు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(WTP) నిర్మించే ప్రాంతాలను, అలాగే ప్రస్తుత హైకోర్టు భవనాన్ని బ్యాంకు బృందం పరిశీలించింది. ఆయా సైట్‌లలో సిఆర్డిఏ, ఏడిసిఎల్ అధికారులు నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. మందడంలో రాజధాని అమరావతిలో అమలు చేస్తున్న గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం(GRM) గురించి సిఆర్డిఏ అధికారులు బ్యాంకు బృందానికి వివరించారు. అర్జీల పరిష్కారంలో అమలవుతున్న GRM విధానం పట్ల బ్యాంకు బృందంలోని సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శాఖమూరు రిజర్వాయర్ వద్ద ఏడిసిఎల్ అధికారులు, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్(PMC), గుత్తేదారులతో బ్యాంకు బృందంలోని సభ్యులు కలిశారు. బ్యాంకు బృందానికి అధికారులు నిర్మాణ పనుల పురోగతిని తెలియజేశారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ABN ఆంధ్రజ్యోతి

# అమరావతిలో ఆసియా అభివృద్ధి బ్యాంకు బృందం పర్యటన

తుళ్లూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) బృందం సోమవారం రాజధాని అమరావతి పర్యటనకు విచ్చేసింది. ఏడీబీ - వాటర్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్టార్ బృందంలోని సభ్యులైన నోరియా సైటో (సీనియర్ డైరక్టర్), మనోజ్ శర్మ (డైరెక్టర్), సంజయ్ జోషి (ప్రిన్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టు), అశ్విన్ హోసూర్ విశ్వనాథ్ (సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్) తొలుత విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చారు. ఏడీబీ బృందానికి సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, అమిలినేని భార్గవ్‌తేజ్ స్వాగతం పలికా రు. అనంతరం సీఆర్‌డీఏ, అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్)లోని ముఖ్య అధికారులతో బ్యాంకు బృందం సమావేశం కాగా రాజధాని అమరావతి నిర్మాణ పురోగతిని కమిషనర్ వివరించారు. అనంతరం బ్యాంకు బృందం మందడంలోని సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కా ర్యాలయం, శాఖమూరు రిజర్వాయర్, నిర్మాణం పూర్తి చేసుకొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాల సముదాయాలు ఇతర భవనాలను పరిశీలించింది. ఆయా సైట్లలో సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. మందడంలో అమలుచేస్తున్న గ్రీవెన్స్ రిడ్రస్సల్ మెకానిజం (జీఆర్ఎం) గురించి అధికారులు బ్యాంకు బృందానికి వివరించారు. అర్జీల పరిష్కారంలో అమలవుతున్న జీఆర్ఎం విధానం పై బ్యాంకు బృందంలోని సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శాఖమూరు రిజర్వాయర్ వద్ద ఏడీసీఎల్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ (పీఎంసీ), గుత్తేదారులతో బ్యాంకు బృందంలోని సభ్యులు కలిశారు.



అమరావతిలో పర్యటించిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సభ్యులు

07/10/2025 | Guntur | Page : 8
Source : https://epaper.andhrajyothy.com

# Asian Development Bank Delegation Reviews Amaravati Development Progress

DECCAN FREEDOM NEWS
Vijayawada



A high-level delegation from the Asian Development Bank (ADB) visited Amaravati, the capital city of Andhra Pradesh, on Monday to assess the ongoing urban development and infrastructure works. The visiting team from the ADB Water and Urban Development Sector included Senior Director Ms. Noria Saito, Director Manoj Sharma, Principal Urban Development Specialist Sanjay Joshi, and Senior Project Officer Ashwin Hosur Vishwanath.

The delegation began its visit at the APCRDA office in Vijayawada, where they were received by APCRDA Commissioner K. Kannababu, along with Additional Commissioners G. Surya Sai Praveen Chand and Amilineni Bhargava Tej. They later held detailed discussions with senior officials of APCRDA and Amaravati Development Corporation Limited (ADCL) regarding the current progress of Amaravati's development projects.

Commissioner Kannababu gave a comprehensive presentation outlining the capital city's planning, progress, and alignment with government objectives. He highlighted key initiatives in urban infrastructure, environmental and social safeguard measures, farmer participation, and employment generation through skill development programmes. The ADB officials were also briefed on the labour welfare measures implemented across the project sites. Following the review meeting, the ADB team visited several key project locations, including the CRDA Special Deputy Collector's Office at Mandadam, Shakamuru Reservoir, the completed residential complexes for MLAs, MLCs, and Gazetted Officers, the Amaravati Government Complex (AGC) comprising the Legislative Assembly and HOD Towers, the N9 Road, and the proposed Water Treatment Plant site. They also visited the existing High Court building.

At each site, CRDA and ADCL officials explained the construction progress, design details, and implementation timelines. During their visit to Mandadam, the delegation was briefed on the functioning of the Grievance Redressal Mechanism (GRM) designed to address public concerns related to the Amaravati project. The ADB officials expressed satisfaction with the GRM's effectiveness and the overall progress of the project.

Later, at the Shakamuru Reservoir site, the team interacted with ADCL officials, Project Management Consultants (PMC), and contractors, who provided updates on project execution and the measures being taken to ensure timely completion. The delegation commended the coordinated efforts between ADB, the State Government, and local agencies in realizing the vision of Amaravati as a world-class capital city.